# నీకు తెలియని నా హృదయం

-మన్నెం శారద

"రాజారావు పెళ్ళాన్ని తీసుకు రావటానికని వాళ్ళత్తగారి వూరు వెళ్ళేడట!" దొడ్లో బాదం చెట్టుక్రిందకూర్చుని పప్పురుబ్బుతూ కాంతమ్మ అన్న మాటలకి అక్కడే గిన్నెలు తోముతున్న సుబ్బులు ఆశ్చర్యంగా తోముతున్న గిన్నె వదిలేసింది.

"నిజమేనాండీ!" సుబ్బులు అనుమానంగా అడిగింది "నిజమేనే! మధ్యలో నాకేమొస్తుందని అబద్ధాలాడాలి? వాళ్ళావిడని, కొడుకుని తీసికొస్తే యిల్లు చాలదని మరోగది కావాలని అడిగేడు. ఎన్నాళ్ళనుండో తలచెడి మన ఇంట్లోనే వుద్యోగం చేసుకుంటూ బ్రతుకుతూన్న శాంతని ఎక్కడికి పొమ్మంటాం? చూద్దాములే అన్నాను" అంది కాంతమ్మ పప్పు ఎగదోస్తూ

సుబ్బులు అనుమానంగా అటూ ఇటూ చూసి "మరి శాంతమ్మగారి సంగతి?" అంది

కాంతమ్మ తేలిగ్గా నవ్వేసింది "నీకూ నీ మొగుడు లేడూ, నాకూ నా పెళ్ళాం లేదని ఏదో కాలక్షేపం చేసేరు. అతగాడి కిప్పుడు అమాంతం పదేళ్ళనాడు వదిలేసిన పెళ్ళాం మీద ప్రేమ పుట్టుకొచ్చింది ఏలుకోవాలనుకుంటున్నాడు ఎవరు కాదనగలరు?"

"అదీ నిజవేలెండి! ఎన్నాళ్ళనాడొదిలేసినా పెళ్ళాం పెళ్ళామేగా! తెగించి ఆడది వస్తే కాదనే మగాడుంటాడా? ఆడపుటక పుట్టినందుకు మనమే వళ్ళు జాగ్రత్త పెట్టుకుని తిరగాలి గాని" సుబ్బులు దీర్ఘం తీసింది.

"ఉష్! శాంత ఇంట్లోనే వుంది వినగలదు. ఇటువంటివి చూసీ చూడనట్టుండాలి" అంది కాంతమ్మ లౌక్యంగా

మాటల్లోనే శాంత మాసిన చీరలు, సబ్బూ పట్టుకొచ్చి కొళాయి దగ్గర కూర్చుంది.

సుబ్బులూ. కాంతమ్మ ఒక్కసారిగా శాంత వంక చూసేరు బట్టలకి సబ్బు పెడ్తూన్న శాంత ముఖంలో వాళ్ళకి కావాల్సిన భావాలు గోచరించటం లేదు.

శాంతని ఓ ఏడుపు ఏడ్పించాలని సుబ్బులకి మహా సరదాగా వుంది పక్కవాళ్ళని ఎత్తిపొడిచి ఏడ్పించటంలో లభించే ఆనందం పదిలక్షలు లాటరీలో వచ్చినా కల్గదు ఆడవాళ్ళకి.

"ఆరు కోర్టుకి ఎక్కి ఇడిపోయేరుకదమ్మా మరిప్పుడు మళ్ళీ ఏలుకోవచ్చా?" అంది సుబ్బులు అమాయకంగా.

"ఏమోనే! కోర్టుగొడవలు నాకు తెలియదు. విడిపోతామంటే పేచీ గాని, కలిసి బ్రతుకుతామంటే కోర్టు వద్దంటుందా? నీ పిచ్చిగాని!" అంది కాంతమ్మ ముసిముసిగా నవ్వుతూ.

"అవున్లెండి! మనకేటితెలుస్తాది? కాంతమ్మగారయితే సదువుకున్నోరు ఇలాటియ్య తెలుస్తాయి?" సుబ్బులు మాటలకి శాంత వెనక్కి తిరిగి చూసింది

"అదేనండి, రాజారావుగారు పెళ్ళావిడని తీసుకొస్తానని వూరెళ్ళేరట మరి కోర్టుకెక్కియిడి పోయేరుకదాండి? ఆయమ్మకి మనోవర్తి కూడ యిస్తున్నారు కదా మరిప్పుడిదేవిటి?" సుబ్బులు ఆరాగా శాంతముఖంలోకి చూసింది.

శాంత జవాబు చెప్పలేదు

మౌనంగా బట్టలకి సబ్బు రుద్దుతూంది

కాంతమ్మ శాంత ముఖం చూసి సుబ్బుల్ని వూరుకోమని సైగచేసి పప్పు గిన్నె తీసికొని లోపలికి నడిచింది

శాంత గుండెలో ఎక్కడో రాజుకుంటూన్న సన్నని మంట సెగలై పొగలై ఆమెని దహిం చేస్తోంది.

అంతులేని ఆలోచనతో ఆమె మెదడు వేడెక్కి చిట్లిపోయేట్టు వుంది

చీకటిని పారద్రోలేందుకు వెలిగించిన దీపమే చూరు పట్టుకునితనఇంటిని భస్మీపటలం చేసేస్తుంటే ఎలా వుంటుందో అలానే వుంది శాంత హృదయం

ప్రేమ, మమత, అనురాగం ఇవన్నీ అర్థం లేని పదాలా! తనని తననుగా ప్రేమించి, అతనికోసం క్రొవ్వొత్తిలా కరిగి, అతని కోసం కన్నీరు నింపే ఆడదంటే మగవాడికి లోకువా! ఆడదాని హృదయాన్ని అర్థం చేసుకోగల మగవాడసలు పుట్టలేదా!

శాంత విలవిల లాడిపోతోంది

"అమ్మగారూ! ఏబదే పనిగా సబ్బు రుద్దేస్తుండారు" సుబ్బులు మాటకి స్పృహలోకొచ్చింది శాంత.

తనచుట్టూ అల్లుకుపోయిన సబ్బు నురగ చూసి తత్తరపడి గబగబా నీళ్ళుపోసి చీరలు జాడించి ఆరవేసి లోపలికొచ్చేసింది

కాంతమ్మ ఓ కంటితో శాంతని కనిపెడుతూనే వుంది.

నిజానికి ఆవిడ పాతకాలం మనిషి. అట్టే చదువుకోనిది. ఆదర్శం పేరుతో కబుర్లు చెప్పటం ఆమెకు చేతకాదు కాని.... పెళ్ళయి ఆ సంవత్సరంలోనే మొగుణ్ణి పోగొట్టుకొని నిర్భాగ్యంగా బ్రతుకుతూన్న ఆడపిల్లని చూస్తే ఆమెకు ఓ విధమైన జాలి ఏ వయసుకా ముచ్చటన్నారు ఆకలి కడుపుకే కాదు శరీరానికి వుందన్న నిజం ఆవిడా ఒప్పుకుంటుంది. రోజూ గులాబుజాములు, మైసూర్ పాక్ లూ తినేవాడికి రోడ్డుపక్కన ఎంగిలి విస్తరాకుల్లో మెతుకులు కతికే వాడంటే రోత: అసహ్యం, తమ ఇంట్లో అద్దెకుంటూ శాంతా రాజారావులు

**ప్రేమ, మమత, అనురాగం-ఇవన్నీ అర్థంలేని పదాలా! తనని తననుగా ప్రేమించి, అతనికోసం క్రొవ్వొత్తిలా కరిగి, అతనికోసం కన్నీరు నింపే ఆడదంటె మగవాడికి లోకువా? ఆడదాని హృదయాన్ని అర్థం చేసుకోగల మగవాడసలు పుట్టలేదా! స్పృహలోకొచ్చింది శాంత**

ఒకరిపట్ల ఒకరు చూపుకొనే అభిమానం. విసురుకునే వాలుచూపులూ. కలిసిన తిరిగిన కాలం అన్నీ ఆమెకు తెలిసినవే! ఇద్దరూ ఓ విధంగా విధి చేతిలో ఓడిపోయిన వాళ్ళే! అత గాడు కట్టుకున్న పెళ్ళానికి కన్న కొడుక్కి దూరమై బ్రతుకుతున్నాడు బొట్టూ కాటుకా పెట్టుకుని రంగు చీరలు కట్టి కట్టుకున్న మొగుణ్ణి పోగొట్టుకుని కాగితం బొమ్మలా తిరుగు తున్నదా అమ్మాయి 'విధి వాళ్ళనికలిపితే....?' కాంతమ్మ చాల సార్లనుకుంది. అందుకే చూసీ చూడనట్టూరుకుంది



సుబ్బుల్లాంటి చిలర రకం ఏదైనా మాట్లాడి నప్పుడు మాత్రం ఏం తెలియనట్టు వూరుకుం టుందావిడ అలాంటి వాళ్ళతో అడ్డంగా మాట్లాడితే వాళ్ళకి అర్ధంకాకపోగా వాళ్ళకి తనే ప్రోత్సాహాంయిచ్చి చెడగొడుతున్నట్లు వూరంతా డప్పుకొట్టి మరీ చెబుతారు

కాంతమ్మకి విచారంగానూ. విచిత్రంగానూ వుంది

చాలకాలంగా వాళ్ళు తమ ఇంట్లోనే బ్రతు కుతున్నారు గత రెండేళ్ళుగా వాళ్ళ స్నేహం పెళ్ళికి దారితీస్తుందనే అనుకొంది కాని ...

కాని.... ఇదేవిటి? విచిత్రం! పాపం! కాంత మళ్ళీ ఓడిపోయింది.

కాంతమ్మ దిగులుగా కూర్చొంది

* * *

వూరి చివర చెరువుగట్టుమీద కూర్చుని గడ్డి పరకలు తెంపుతూంది కాంత

ఎదురుగా అస్తమిస్తున్న సూర్యునికాంతితో చెరువంతా ఎర్రబారింది

"ఇంకా స్వేపటిలో వెలుగు హరించి చీకటి ముసురుకుంటుంది కాని ఈ ప్రపంచానికి మళ్ళీ రేపువుంది తిరిగి వెలుగొస్తుంది కాని ....తనకు? అంతులేని చీకటి" నిస్తేజంగా ఆమె పెదవులపై చిరునవ్వు మెరిసి మాయ మయ్యింది.

చెరువులో చేపల కోసం దొంగధ్యానంచేసే తెల్లని కొంగల్ని చూస్తే అకస్మాత్తుగా రాజా రావు గుర్తొచ్చేడు కాంతకి.

కాంత మనసు బాధతో మూల్గింది. రాజా రావు తనకి చెప్పిన మాటలు చేసినబాసలు. తన పట్ల ప్రకటించిన ప్రేమ. అనురాగం యివన్నీ చేతికి అందక నీటిమీద తేలుతూన్న అలల్లాంటి వేనా?

ఇందులో ఎంతవరకు తన ప్రమేయం వుంది?

ఈ నాటి తన వ్యధకి తానెంతవరకూ బాధ్యురాలు?

కాంతకి అయోమయంగావుంది.

ఇప్పటి రాజారావుకి-ఆ నాడు తనని ప్రేమ భిక్షకోరి తన ముందు చేతులుచాచి యాచించిన రాజారావుకి ఎంత తేడా?

భవిష్యత్తు లేదనుకున్న కాంత గతాన్ని త్రవ్వుకొని బాధపడటంతప్ప మరేమీ చెయ్యి లేదు

ఆ రోజుల్లో....

రాజారావు నీరసంగా నిస్తేజంగా ఒంటరిగా బాధపడే ప్రతి సాయింత్రం తోటిమనిషిలా స్నేహితురాలిలా అతన్ని వూరడించింది తోడై నిలచింది చిన్నపిల్లాడిలా లాలించింది.

రాజారావు తనకి చెప్పని విషయంలేదు దాచుకున్న రహస్యమూలేదు

రాజారావు పెద్దవాళ్ళు కుదిర్చిన కన్నెపిల్ల మెడలో తాళికట్టేడు. సంసారపు జీవితంమీద కోటి కలలుకన్న రాజారావుకి మొదట్లోనే పెద్ద దెబ్బ తగిలింది. అతనిభార్య లక్ష్మి అతనితో కాపురానికి అతను వుద్యోగంచేసే వూరు రానంది. దాన్నే సమర్ధించేరు ఆమె తల్లి దండ్రులు

"చిన్నపిల్ల! గారంగా పెరిగింది పైగా దానికంత పనిపాటలురావు నువ్వే ఈ వూరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకోబాబూ!" అన్నారు మామగారు వినయంగా.

"అదెలా కుదురుతుందండీ!" అన్నాడు రాజారావు

"ఎందుకు కుదరదు? హైద్రాబాదులో మన

వాడే ఓ మినిష్టరున్నాడు ఓటికెలో నీ ట్రాన్స్ఫర్ ఆర్డరు తీసుకొస్తాను" అన్నాడాయన తెల్లబడిన మీసాలు సగర్వంగా తిప్పుకుంటూ.

"ఇక్కడి వుండటం ఏం బాగుంటుందండీ" అన్నాడు అయిష్టంగా రాజారావు.

"ఎందుకు బాగోదు నాయనా! వున్నవూరు! చల్లటి పెంకుటిల్లు ఇంటిపాడి. చేలో పండిన కాయగూరలు! ఫిలిస్తే పరిగెత్తుకొచ్చే పాలేళ్లు! వుండిచూడు! నీకే తెలుస్తుంది!" అన్నది అత్తగారు అరచేతిలో స్వర్గం చూపిస్తూ.

రాజారావు 'యిదీ' అని తేల్చుకోకుండానే మామగారుతెచ్చిన ఆర్డరు తీసుకుని అత్తగారి వూరు చేరకతప్పలేదు.

వచ్చిన కొద్దికాలంలోనే రాజారావుకి అత్తగారింటి కాపురం నచ్చలేదు

లక్ష్మికి తనయిల్లు-తన భర్త అనే సరదాలు లేవు పైగా ఆమె మాటలనిండా అడుగడుగునా అహంభావం: ఆమెమీద డబ్బు నీడలు! అన్ని అవసరాలు జీతపు డబ్బులోనే తీర్చకోవాలనుకునే భర్తంటే చులకనభావం!

లక్ష్మి తనని ఓ మనిషిలా చూడ్డంలేదని అతనికో దిగులు! తనయిల్లూ అంటూ లేదని ఓ నిరాశ!

తన వ్యక్తిత్వం మరుగునపడి మామగారి యింటి గోడలమధ్య సమాధి అయిపోతున్నదనే నిస్పృహ!

ఇవన్నీ కలిసి లక్ష్మిరాజారావుల మధ్య దూరాన్ని పెంచసాగేయి ఫలితం రాజారావు ట్రాన్స్ఫర్ చేయించుకుని దూరంవచ్చేసేడు భార్యభర్తని అనుసరించాలని అతని వుద్దేశ్యం! అలానే జరిగి ఆమె వెదుక్కుంటూ వస్తుందని అతను అపోహ పడ్డాడు!

కాని అతని ఆశ నిరాశచేస్తూ అతనికి లాయరు నోటీసు వచ్చింది దాన్నిండా అబద్ధాలు! వివాహమైన యీ రెండేళ్ళలో అతను లక్ష్మిని పెట్టిన బాధలు, అతనికున్న దురలవాట్లు- ఏ కరువు పెట్టిందా కాగితం!

రాజారావు కోర్టుచుట్టూ తిరిగేడు!

ప్రతి హియరింగ్‌కివెళ్ళి నీరసపడివచ్చే రాజారావునిచూస్తే శాంతకి చెప్పలేని జాలి వేసేది. ఆ జాలే ఆమెని అతనికి దగ్గరచేసింది. ఇద్దరి మధ్యా పేరుకున్న నిరాశ. ఒంటరితనం వాళ్ళ మధ్య అనురాగాన్ని మొలకెత్తింపజేసింది.

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని డైరక్టుగా చెప్పకపోయినా వారి చేష్టలు ప్రేమనే ప్రతిఫలింపచేసేయి.

"నా పెళ్ళికి ఒ క్షణం ముందయినా నీ పరిచయ భాగ్యంకలిగివుంటే ఎంత బావుండేది!" రాజారావు దిగులుగా శాంత చేయి పుచ్చుకుని గడ్డానికి హత్తుకుంటూ అన్నాడు


"ఏమిటో ఆ బాగు!" అర్థమవుతూన్న శాంత కవ్వింపుగా అడిగింది.

రాజారావు శాంత కళ్ళలోకి తదేకంగా చూసేడు

పొడవాటి ఆ వాలు కళ్ళు సిగ్గుతో క్రిందకి వాలేయి

"శాంతా, నువ్వులేందీ నేను బ్రతకలేను. నాకు నువ్వుకావాలి! అయ్ లవ్ యూ! రాజారావు శాంత నడుంచుట్టూ చెయ్యివేసి తమకంగా అన్నాడు.

"మీరు తెలిసే మాట్లాడుతున్నారా" శాంత మెల్లిగా అతని పట్టు విడిపించుకుంటూ అడిగింది



ముష్టి

"రోడ్డు మీద ఎక్కడపడితే అక్కడ అడుక్కోవడానికి సిగులేదూ? ఆఁయ్" అన్నాడు ముత్యాలరావు ముష్టివాడ్ని

"బావుంది బాబయ్యా! దీనికి నన్నో ఆఫీసు పెటుకోమంటారేటి? అన్నాడు ముష్టివాడు.

—లవ్

"ఏం?" రాజారావు ప్రశ్న.

"నేను ... నేను .... ఓ సారి భర్తని పోగొట్టుకున్న దౌర్భాగ్యురాల్ని"

శాంత మాటలు పూర్తికాందే ఆమెనోరు మూసేసేడు రాజారావు

"ప్లీజ్! శాంతా! ఇంకెప్పుడూ నాదగ్గర అలా మాట్లాడొద్దు! జీవితంలో దగాపడ్డ మన యిద్దరం ఒకరినొకరు అర్థంచేసుకుని హాయిగా తియ్యగా బ్రతుకుదాం! ఆరోజు వస్తుంది!"

"ఎప్పుడైనా మీ భార్య మీ నీడను కోరుకుంటే."

శాంత ప్రశ్నకి రాజారావు ముఖం ఎర్రబడింది. "శాంతా! ఇంకెప్పుడూ ఆవిడ పేరెత్తకు! పెళ్ళిమూలంగా మా యిద్దరి మధ్య తెంచుకోవాల్సినంత తీయని బంధం ఏవీలేదు ఈ కోర్టుకేసు తేలిపోతే తిరిగి ఆమెను తలచుకోవాల్సిన క్షణాలు నా జీవితంలో మరెన్నడూ రావు"


"బంధం వుంది. ఆ సంగతి మరచిపోతున్నారు."

"ఏమిటది?"

"మీ యిద్దరి అనుబంధానికి ఓ తీపిగుర్తు వుంది. మీకో కొడుకు వున్నాడు"

రాజారావు ఓక్షణం మాటాడలేదు తర్వాత దిగులుగా అన్నాడు.

"నిజమే! కాని వాణ్ణి నేనింతవరకూ చూడలేదు జీవితంలో ఓడిపోయి తెగించి ముందడుగు వేయబోయే ప్రతివాళ్ళని పిల్లలనేబంధం అడ్డంపెట్టి వెనక్కి లాగి తిరిగి వుచ్చులో బిగుస్తుంది మన సమాజంది. కాని నేను





విడిది ?

"వేసవికి సిమ్లా వెళ్ళారుగా అప్పుడే తిరిగొచ్చేశారేం?" అడిగాడు సినిమా విలేకరి తార నటశ్రీని

"సిమ్లాలో నా బంగళాలో ఎయిర్ కండిషన్ మిషిన్ రిపేరులో వుంది.... అందుకే వచ్చేశా...." అంది నటశ్రీ నిట్టూర్పుగా.

—ఐన్

ఈ బంధంతో వెనుకడుగు వేయను శాంతా! అలాగని కన్న కొడుకుని మోసంచెయ్యను ఎప్పుడైనా—ఏనాడైనా నేను కావాలని వాడు వస్తే వాడికి నాయింట్లో స్థానం వుంటుంది. కాని వాడి తల్లికి కాదు"

శాంత అతని గుండెల్లో తలదాచుకుంది.

ఎన్నాళ్ళగానో మోడుగా బ్రతుకుతున్న ఆమె జీవితంలో రాజారావు స్నేహం పన్నీరు చిలకరించింది. ఆమె కళ్ళు క్రొత్తకాంతు లీనేయి!

అతని స్పర్శతో ఆమె శరీరం పువ్వులా వికసించింది.

ఇన్నాళ్ళుగా యిన్నేళ్ళుగా ఆకురాల్చిన శిశిరంలో బ్రతుకుతూన్న వాళ్ళ జీవితాల్లో వసంతం త్రొంగిచూసింది.

ఆక్షణం వాళ్ళుపొందిన అనుభూతి వాళ్ళకు మాత్రమే తెలుసు!

ఆనాటినుండి కోర్టుకేసు తేలేంతవరకు వాళ్ళు వూహల్లో తేలిపోతూ ఒక వూపిరై బ్రతికేరు

సంవత్సరం క్రితమే కోర్టు తీర్పుయిచ్చింది

ఆమెని వదలివున్న యిన్నిరోజులకీ మొత్తంగా భరణం యిచ్చుకోవాలి జీతంలో మూడోవంతు ఆమెకు చెందుతుంది. ఇష్టపడి ఆమె భర్తదగ్గరకి వస్తే ఆమెను అతను స్వీకరించాలి! లేదా మరో రెండు సంవత్సరాలు అతను ఆమె ఏవిధంగాను కలవకపోతే అతను మరో పెళ్ళి చేసుకోవచ్చు!

పై తీర్పువిని రాజారావు హతాశుడయ్యేడు

శాంతికి కొంత బాధ కల్గినా దానిని కప్పిపుచ్చుకుని అతన్ని ఓదార్చింది.

"మరో రెండేళ్ళు మాత్రమే! ఎంతలో గడిచిపోతాయి! మీకు తెలుసా? పెళ్ళిప్రేమకి పుల్‌స్టాపట! మనం యిలానే ఆశలు పెంచుకుంటూ అనురాగాన్ని పంచుకుంటూ సుఖంగా బ్రతుకుదాం."

రాజారావు శాంత చేతిని కళ్ళకి అద్దుకున్నాడు.

భరణం విషయంలోకూడ శాంత అతనికి సహాయం చేసింది బాంక్‌లోవున్న డబ్బంతా వూడ్చి రాజారావు చేతిలో పెట్టింది.

రాజారావుకి మాటలు రాలేదు

శాంతపంక అతను కృతజ్ఞతతో చూసేడు

శాంత ప్రేమలో రాజారావుకి కాలం తెలియలేదు ఓ సంవత్సరం రెక్కలు విదిల్చి ఎగిరిపోయింది.

ఇంక ఒక్క సంవత్సరం.... అంతే!

'ఆక్షణం తర్వాత ఆనందం అంతా నాదే' అనుకున్నాడు రాజారావు ఎంత బాగున్నా ఎప్పుడూ వసంతమే వుండదు.

మనుష్యుల బ్రతుకుల్లో సంతోషంకూడ ఓ ఋతువులాంటిదే!

ఆరోజు అదోలావున్న రాజారావుని గమనించింది శాంత

అతను దిగులుగావుంటే ఆమె భరించలేదు

అతని కళ్ళలో నీరూరితే ఆమె చూడలేదు!

అతను అన్నం తినకపోతే ఆమె మంచి నీళ్ళుకూడ ముట్టలేదు!

గుండెనిండా ప్రేమని పొదువుకున్న ఆమె అతన్ని లాలించి గుచ్చిగుచ్చి అడిగింది కొసరి కొసరి అన్నం తినిపించింది

"చివరకు మీబాధ పోగొట్టడానికి నేనేం చెయ్యాలి?" అని త్యాగానికి సిద్ధపడింది.

రాజారావుకి యిదే అదనుగా తోచింది. "నాకోసం ఏమైనా చెయ్యగలవా?" రెట్టిస్తూ అడిగేడు.

"ప్రాణమైనా యిస్తాను" ధీమాగా చెప్పింది శాంత

"నన్ను.... నన్ను వదులుకోగలవా?"

శాంత నివ్వెరపడి చూసింది.


అతను హాస్యానికి అన్నాడేమోనని సందేహంగా చూసింది

రాజారావు నిజంగానే అన్నాడని అతని ముఖం చెబుతోంది.

కలలోకూడ వూహించని ఆమాట ఆమెను నిలువునా కృంగదీసింది మాటలురానిదానిలా రాయిలా కూర్చొంది

రాజారావు ఆ మౌనాన్ని ఛేదిస్తూ అన్నాడు. "నిన్ను మోసం చెయ్యాలని కాని, వదులుకోవాలని కాని ఎన్నడూ అనుకోలేదు శాంతా! నీవుపకారం. నీవు చూపిన ఆదరణ మరచిపోయేంత కృతఘ్నుణ్ణికాను! కాని... కాని.... రెండు రోజుల క్రితం ఓ ఎనిమిదేళ్ళ కుర్రాడు నాదగ్గరకొచ్చేడు. వాడు .... ఎవరోకాదు! నా రక్తం పంచుకుపుట్టిన నా కొడుకు! వాడు నా ఆశ్రయం కోరుతున్నాడు వాణ్ణెలా కాదనగలను!

కాని.... వాడు వాడి అమ్మ లేనిదే వుండలేడట! అమ్మతో వస్తానని రెండు రోజులుగా ఒక్కలా బ్రతిమాలుతున్నాడు నా మనసు ఎందుకో వాణ్ణిచూడగానే మెత్తబడిపోతున్నది. వాడికోసం వాడి తల్లిని క్షమించక తప్పదనిపిస్తోంది! చెప్పు శాంతా! నేనిప్పుడేం



చెయ్యాలి "

శాంతికి మాటలు రాలేదు!

అంతా జరిగిపోతున్నది చూస్తూవుండటమే తప్ప తనేం చెయ్యగలదు!

అతను తనని పెళ్ళిచేసుకోవాలని ఆమె కసలు మొదటిలో ఆశలేదు! ఒంటరితనంతో విసిగిపోయిన తన హృదయం ఓ ఆత్మీయుణ్ణి కోరుకుంది ప్రేమకోసం ఆర్తిచెందింది. అనురాగంకోసం ఆరాటపడింది

ఆ తపనతోనే అతన్ని బాధల్లో పూరడించింది

అతనికోసం కన్నీరు కార్చింది. విలపించింది బాధపడింది! చిరవరకు.... చివరకు తనకు మిగిలిందేవిటి?

తన హృదయంమీద ఎక్కడ కొట్టాలో అక్కడే కొట్టేడు రాజారావు. ఏరుదాటడానికి తెప్పలా తనని వుపయోగించుకున్నాడు. ఎంత భయంకరంగా పారుతున్న ఏటిని దాటినా తెప్పపట్ల కృతజ్ఞత ప్రకటించే పిచ్చివాడుంటాడా?

ఆతర్వాత అంతా జరిగిపోయింది.

రాజారావు భార్యాబిడ్డలకోసం వాళ్ళవూరెళ్ళేడు. రేపోమాపో వాళ్ళు వచ్చేస్తారు!

శాంత ఆలోచననుండి బయటపడేసరికి చీకటి దట్టంగా నలువైపులా వ్యాపించింది.

శాంతలేచి శూన్యమనస్కగా ఇంటివేపు నడకప్రారంభించింది

* * *

"పిన్నిగారూ!"

వంటచేసుకుంటున్న కాంతమ్మ ఆపిలుపుకి వెనక్కితిరిగి చూసింది.

చూసిన మరుక్షణమే నిర్ఘాంతపోయింది

తెల్లచీరలో బొట్టులేకుండా నిర్జీవంగా నిలబడ్డ శాంతని చూడగానే ఆమె కళ్ళలోనీళ్లు తిరిగేయి

"ఏవిటిది శాంతా!" అంది గబుక్కున చేయిపుచ్చుకుని.

"నేనుండాల్సింది ఇలానే కదా!" శాంత నిర్లిప్తంగా జవాబిచ్చింది.

"కాని.... ఇప్పుడేం అవసరంవచ్చిందని?"


శాంత నిట్టూర్చింది. "మీకు తెలియందేముంది పిన్నిగారూ! మనసువుందని పారేసుకోవటం ఆడజాతి దౌర్భాగ్యం. ఆ బలహీనతనికనిపెట్టి ఆడటం మగవాడి సరదా. నేను ఇలావుంటే అద్దంలో నా రూపమైనా నన్ను వెన్నుతట్టి హెచ్చరించి నా పరిధిని తెలియజేస్తుంది."

కాంతమ్మ క్షణం మాట్లాడలేకపోయింది ఆమె మనసులో ఎన్నో ఆలోచనలు! చదువులేక తాము వెనుకబడి బ్రతుకుతున్నాం అని—పురుషాధిక్యానికి తలఒగ్గి బానిసల్లా బ్రతుకుతున్నామని! ఈ చదువుకుని ఉద్యోగాలుచేసే స్త్రీలుకూడా మగవాడిచేతిలో ఎందుకు ఓడిపోతున్నారు? ఎందుకిలా బలయిపోతున్నారు!

ఆమె అంతరంగం చిన్నగా నవ్వింది.

దేవుడు స్త్రీకెన్ని తెలివితేటలు. అందమూ ఇచ్చినా మనసు మెత్తనచేసి వదిలిపెట్టాడు! అదే ఆమెకు శత్రువు! అందుకే ఏరంగంలో వున్నా. ఎంత గొప్పపేరు సంపాదించినా మగాణ్ణి ప్రేమపేరుతో నమ్మి తనసర్వం అర్పించుకొని త్యాగమూర్తి బిరుదు సంపాదించుకొంటుంది. ఎన్నితరాలు మారినా ఇది మారదు!

"ఇవిగోండి తాళాలు! నేను ఇలు ఖాళీచేస్తున్నాను" శాంత కాంతమ్మచేతిలో తాళాలుంచింది.



పేరులోనే వుంది

"నా భాగ్య పేరున్న అమ్మాయినే ఆఫీసులో పర్సనల్ సెక్రెటరీగా అపాయింట్ చేశా...." అన్నాడు ఆనందరావు అనంతరావుతో

"ఎందుకు?" కుతూహలంగా అడిగాడు అనంతరావు.

"ఎక్కడపోయి రాత్రిళ్ళు కలవరించినా బాధలేదు...." అన్నాడు ఆనందరావు

—లున్

"నువ్వెందుకు వెళ్ళిపోవటం?" కాంతమ్మ ఆశ్చర్యపోయింది.

శాంత నిర్లిప్తంగా నవ్వింది "ఆయన మరోగది కావాలన్నారుగా! నాగది ఇవ్వండి"

కాంతమ్మ మాట్లాడలేక చూసింది.

'ఈ పిల్ల ఎంత పిచ్చిది! ఇంకా వాడి సుఖమే ఆలోచిస్తున్నది'

మెల్లిగా కదిలివెళ్ళిపోతూన్న శాంతని కన్నీళ్ళతో కన్పించేవరకుచూసింది కాంతమ్మ.

* * *

శాంత ఖాళీచేసినగదికూడతీసుకుని కాపురం పెట్టేడు రాజారావు

అతనిప్పుడు బిజీ! ఆఫీసునుండి రాగానే పిల్లవాడికి పాఠాలుచెప్పుకోవాలి! ఇంటికికావాల్సినవి తెచ్చుకోవాలి! చాలా ఏళ్ళకు కలిసిన భార్యతో కబుర్లాడాలి! ఇంతలో నిద్ర ముంచుకొచ్చేస్తుంది.

ఎప్పుడైనా నిద్రపట్టక అతనికి గనుక మెలకువవాస్తే ఆ నిశీధిలో. ఆ నిశ్శబ్దంలో ఆ ఇంటి గోడలనుండి వల్లివిస్తున్న ఓపాట అతని చెవులకి సోకతీరుతుంది.

'నీకు తెలియని నా హృదయం నీకై ఇక్కడే వదిలేను ప్రియా!' అని ఓ కంఠం జాలిగా. ప్రేమగా పలుకరించి తీరుతుంది.

కాని... రాజారావుకి మెలకువ రావాలి కదా!

*

ఎన్ని?

AVM

